క్లుప్తంగా

పోక్సో కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు



గుంటూరు లీగల్: ఫాస్ట్ ట్రాక్ కోర్టుల కంటే కూడా వేగంగా కేసులను పరిష్కరించాలని పోక్సో చట్టం కింద ప్రత్యేకంగా ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేశారని పోక్సో కోర్ట్ ప్రత్యేక న్యాయమూర్తి షమీ వర్ధని సుల్తానా బేగం అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం నుండిక్ బాల్యం– బాలల రక్షణ ఉద్యమం పాన్ ఇండియా స్కూల్ అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని చట్టంలో ఎప్పటికప్పుడు సవరణలు జరుగుతూ ఉంటాయని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ మాట్లాడుతూ పిల్లల రక్షణను బలోపేతం చేయడం, ప్రతి బిడ్డ సురక్షితమైన, భద్రమైన భయం లేని బాల్యాన్ని ఆనందించేలా చూడటం కార్యక్రమం ముఖ్యోద్దేశమని అన్నారు. సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) సి.రమణా రెడ్డి మాట్లాడారు.

ముగిసిన వర్ధిలీ అంతర కబాశాలల మహిళా కబడ్డీ పోటీలు

- విజేతగా ఏఎన్‌యూ మహిళా జట్టు
- రన్నరప్‌గా గుంటూరు ఉమెన్స్ డిగ్రీ కళాశాల



విజేత ఏఎన్‌యూ జట్టుకో నిర్వాహకులు

నరసరావుపేట రూరల్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(ఏఎన్‌యూ) అంతర కళాశాలల మహిళా కబడ్డీ టోర్నమెంట్ విజేతగా ఏఎన్‌యూ జట్టు నిలిచింది. ద్వితీయ స్థానాన్ని గుంటూరు మహిళా డిగ్రీ కళాశాల జట్టు సాధించింది. కేసానువల్లిలోని ఏఎఎం ఫార్మసీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన వర్ధిలీ అంతర కళాశాలల మహిళా కబడ్డీ టోర్నమెంట్ మంగిలిం. పోటీలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల తృతీయ స్థానం, తెనాలి జేవీజీజీ కళాశాల జట్టు నాలుగో స్థానంలో నిలిచాయి. పోటీలలో ప్రతిభ కనబరిచిన 14మంది క్రీడాకారిణులతో వర్ధిలీ జట్టును ఎంపిక చేశారు. వీరు త్వరలో జరిగే సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో పాల్గొంటారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశానికి ఈతర్ జనాభినరం కళాశాల దైరెక్టర్ ఎన్‌కె నజ్మా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ యోగా కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు, సెంట్రక్ కమిటీ సభ్యులు చుండు వెంకట్రావు పాల్గొన్నారు.

హత్య కేసులో నలుగురు నిందితులు అరెస్ట్

- జరు బాటిల్‌తో దాడి చేసి దారుణం
- రూ.10 వేలు అడిగితే హతమార్చిన వైనం
- వెస్ట్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు వివరాలు వెల్లడి



మాట్లాడుతున్న డీఎస్పీ

లక్ష్మీపురం: హత్య కేసులో నలుగురు నిందితులను పట్టాభిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, సీఐ గంగాధర వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. సీఐ గంగాధర వెంకటేశ్వర్లు సిబ్బంది సహకారంతో సాంకేతిక పరిజ్ఞానం సీసీ కెమెరాల ఫుటేజ్‌ల ఆధారంగా దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అక్టోబర్ 22న ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్–3, విజ్ఞాన్ కళాశాల వెనుక, పలకలూరు రోడ్డులో దొడ్డ నాగరాజు మృతదేహం లభించింది. మిస్సింగ్ కేసును అనుమానాస్పద మృతిగా కేసు నమోదుగా మార్చి పట్టాభిపురం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలో మృతుడికి సంబంధించిన ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ లభించలేదు. దీంతో గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, పర్యవేక్షణలో పట్టాభిపురం సీఐ గంగాధర వెంకటేశ్వర్లు సిబ్బంది సహకారంతో సాంకేతిక పరిజ్ఞానం సీసీ కెమెరాల ఫుటేజ్‌ల ఆధారంగా దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో వెంగళాయపాలెంలో బిట్స్ ఆవర్‌మైండ్ట్స్‌లో నివాసం ఉంటున్న నడి దుర్గా యశ్వంత్, స్థంభాలగరువుకు చెందిన రెడ్డి మల్లు అలియాస్ మనోజ్, అదవితెక్కె పాడు బిట్స్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న వర్రా రవాలిన్ దుబ్బు గురించి యశ్వంతును ప్రశ్నించడంతో వారి మధ్య గొడవ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో యశ్వంత్ నూచన మేరకు మిగిలిన ముగ్గురు నిందితులు నాగరాజును ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్–3 ప్రాంతానికి తీసుకువెళ్లి బీరు బాటిళ్లతో దాడి చేసి గాయపరిచగా నాగరాజు చనిపోయినట్లు నిందితులు అంగీకరించారు. నిందితులను శుక్రవారం రాత్రి 9 గంటలకు అరెస్ట్ చేసి, వీరి వద్ద ముద్దాయిలు నాగరాజుకు చెందిన ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌లతో పాటు నిందితులకు చెందిన రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బీరు బాటిళ్లతో దాడి చేసి హతమార్చిన నలుగురిని జిల్లా కోర్టులో హాజరు పరచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. ఈ కేసులో ప్రతిభగా కనబర్చిన స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు, కానిస్టేబుల్‌లు మణి, సైదాలను అభినందించారు.

అంతర్జాతీయ హ్యాకథాన్‌లో కేఎల్‌యూ విద్యార్థి ప్రతిభ

- రూ.10 లక్షల నగదు బహుమతి
- 10 వేల సింగపూర్ డాలర్ల స్టార్టప్ నిధులు



జ్ఞపకంను అభినందిస్తున్న ప్రో వీసీ డాక్టర్ కె.రాజశేఖరరావు తదితరులు

తాడేపల్లి రూరల్: అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సింగపూర్–ఇండియా ఇంటర్నేషనల్ హ్యాకథాన్‌లో తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరంలోని కేఎల్‌యూ విద్యార్థి ప్రతిభ చాటి రూ.10 లక్షల నగదు బహుమతిని అందుకున్నారు. విద్యార్థి జ్ఞపకీయ వర్ధిలీ ప్రతిభిని అధారణలు శనివారం అభినందించారు. వర్ధిలీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు మాట్లాడుతూ ఈ పోటీలను అభిల భారత సాంకేతిక విద్యామండలి, కేంద్ర విద్యాశాఖ చెందిన ఇన్నోవేషన్ సెల్, టీఎఈ సింగపూర్ సంయుక్తంగా నిర్వహించాయని తెలిపారు. పోటీల్లో విజయం సాధించిన జట్లకే ఇంటర్నేషనల్ హ్యాకథాన్‌కు 13,750 సింగపూర్ డాలర్ల నగదు బహుమతి లభించిందని, భారతీయ కరెన్సీలో ఇది సుమారు రూ.10 లక్షలకు సమానమని, దీంతోపాటు స్టార్టప్ అభివృద్ధి కోసం అదనంగా 10,000 సింగపూర్ డాలర్ల నిధులు కూడా అందనున్నాయని పేర్కొన్నారు. అనంతరం వారు స్వర్ణభారతి నగర్‌కు చెక్కగా, అక్కడ నాగరాజు తనకు రావాల్సిన డబ్బుల గురించి యశ్వంతును ప్రశ్నించడంతో వారి మధ్య గొడవ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో యశ్వంత్ సూచన మేరకు మిగిలిన ముగ్గురు నిందితులు నాగరాజును ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్–3 ప్రాంతానికి తీసుకువెళ్లి బీరు బాటిళ్లతో దాడి చేసి గాయపరిచగా నాగరాజు చనిపోయినట్లు నిందితులు అంగీకరించారు. నిందితులను శుక్రవారం రాత్రి 9 గంటలకు అరెస్ట్ చేసి, వీరి వద్ద ముద్దాయిలు నాగరాజుకు చెందిన ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌లతో పాటు నిందితులకు చెందిన రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బీరు బాటిళ్లతో దాడి చేసి హతమార్చిన నలుగురిని జిల్లా కోర్టులో హాజరు పరచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. ఈ కేసులో ప్రతిభగా కనబర్చిన స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు, కానిస్టేబుల్‌లు మణి, సైదాలను అభినందించారు.

బాలల అక్రమ రవాణాను అడ్డుకున్న జీఆర్పీ, ఆర్పీఎఫ్



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌ఐ సరస్వతి

తెనాలిరూరల్: బాపట్ల రైల్వే స్టేషన్‌లో నలుగురు బాలలను అధికారులు రక్షించారు. ఉపాధి పేరుతో జార్ఖండ్ నుంచి బాలలను తరలిస్తున్న వ్యక్తిని ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులు పట్టుకున్నారు. తెనాలి జీఆర్పీ ఎస్‌ఐ ఎల్.నరసింహారావు వెల్లడించిన వివరాల ప్రకారం.. జీఆర్పీ ఆర్పీఎఫ్ బృందాలు, బాపట్ల జిల్లా బాలల సంరక్షణ విభాగం, ఏపీ ఆసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్, వేల సస్పంద సంస్థల ప్రతినిధుల సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ధన్‌బాద్– అలప్పుజా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న నలుగురు బాలలను గమనించారు. వారి ఇంటర్ తరహర వివరాలు పరిశీలించి, మైనర్లుగా నిర్ధారించారు. వారితోపాటు ప్రయాణిస్తున్న ఒక నలుగురినితి వ్యక్తి, పాపిపోయేందుకు ప్రయత్నిస్తుండగా గుర్తించి, అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. జార్ఖండ్‌కు చెందిన సునీల్ లోహ్రా ఆ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలలను, వారి తల్లిదండ్రులను సంప్రదించి, ఉపాధి కల్పిస్తామని నమ్మించి, హటియా రైల్వేస్టేషన్‌కు తీసుకువచ్చి, రైలు టికెట్లు ప్రయాణ ఖర్చులు కోసం డబ్బులు ఇచ్చి వారిని తీసుకువెళుతున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అనంతరం నలుగురు బాలలను, అనుమతి వ్యక్తిని బాపట్ల రైల్వేస్టేషన్‌కు తీసుకువచ్చారు. అతని నుంచి రక్షించిన ఒక బాలుడు, ముగ్గురు బాలికలను గుంటూరు జిల్లా సైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఎదుట హాజరుపరిచారు. కమిటీ ఆదేశాల మేరకు బాపట్లలోని ఎంఆర్ నగర్‌లో ఉన్నపి ఆర్ఫన్ ఏషియా చిల్డ్రన్ హోమ్‌కు వారిని తరలించారు. బాలల అక్రమ రవాణాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు పరిశీలన

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డి.లక్ష్మీ పార్థసారథి

తాడేపల్లి రూరల్: అమరావతి రాజధాని అభివృద్ధిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు ఫేజ్–3 నిర్మాణ పనులను అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి శనివారం పరిశీలించారు. ఉండవల్లి నుంచి తాడేపల్లి వరకు సుమారు 3.4 కిలోమీటర్ల మేర చేపడుతున్న ఈ రహదారి నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీతానగరం బోటింగ్ యార్డు వద్ద బకింగ్‌హామ్ కెనాల్ మెంబర్ నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను పరిశీలించారు. అక్కడ నిర్మిస్తున్న 14 పిల్లర్ల పనుల పురోగతిపై నిర్మాణ సంస్థ ఎస్‌ఈలీ ప్రతినిధులతో చర్చించారు. పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బోటింగ్ యార్డు వద్ద ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న సుమారు 50 ఏళ్ల వయస్సు కలిగిన రావి, వేప చెట్లను తొలగించకుండా కుదుళ్లతో సహా సురక్షితంగా తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ పనులను ఎస్‌ఈ ఆదేశించారు. ఈ మేరకు ఏడు వృక్షాలను ఇతర ప్రాంతాలకు తరలించడానికి